





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 27 ఏప్రిల్ 2025 పేజీలు 8




# గంగపుత్రులకు సాయం

- చేపల వేట నిషేధం కాలంలో ఇబ్బందులు పడకూడదు
- మత్స్యకారులు ఇబ్బంది పడకుండా ఒక్కొక్కరికి రూ.20వేల ఆర్థిక సహాయం
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చేపల వేట నిషేధం కాలంలో మత్స్యకారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.20వేల ఆర్థిక సహాయం అందిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం గ్రామంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించి గంగపుత్రులకు ఒక్కొక్కరికి 20వేల రూపాయలు చొప్పున మెగా బ్యాంకు చెక్కును అందజేశారు.అదేవిధంగా జిల్లా స్థాయిలో నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్లో జిల్లా కలెక్టర్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి 13,077 మంది మత్స్యకారులకు సంబంధించి 26,15,40,000 రూపాయల మెగా బ్యాంకు చెక్కును పంపిణీ చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి మత్స్య సంపద సంరక్షణకు సముద్ర తీరంగల ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14వ తేదీ వరకు చేపల వేట నిషేధం విధించబడిందన్నారు. జిల్లాలో మచిలీపట్నం, కోడూరు, నాగాయలంక, కృత్తివెన్ను మండలాలు తీర ప్రాంత మండలాలుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హత గల మత్స్యకారుల గణన చేపట్టడం జరిగిందని, 2,263 బోట్లు ఉన్నాయని 13,331 మంది మత్స్యకారుల పేర్లను అప్లోడ్ చేయగా అందులో 13,077 మందిని ఈ సంవత్సరానికి వేట నిషేధ భృతికి అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. వారికి ఒక్కొక్కరికి 20 వేల రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలోకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఆ ప్రకారం జిల్లాలో 26 కోట్ల 15 లక్షల 40 వేల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మత్స్య సంపద యోజన పథకాన్ని మరో సంవత్సరం పొడిగించిందని ఆ పథకాన్ని మత్స్యకారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్నమెంటల్ ఫిషింగ్ అధ్యయనం కోసం


మిగతా 2లో


పీఎం సూర్య ఘర్ కోసం

# ప్రత్యేక శిబిరాలు

పథకం నూటికి నూరు శాతం అమలుకు
9 ఆదర్శ గ్రామాలు ఎంపిక

కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వచ్చే మే నెల 11 వ తేదీన పీఎం సూర్య ఘర్ పథకం మంజూరు కోసం ఎంపిక చేసిన 9 ఆదర్శ గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను


2


విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు

# అనూహ్య స్పందన

- వినూత్న ఆలోచనలతో ఇప్పటికే 200కు పైగా ఎంట్రీలు
- ఔత్సాహికులకు మరో అవకాశం, మే 10 వరకు ఎంట్రీలకు చివరి తేదీ..
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడిని జతచేసి 200 మందికి పైగా తమ ఎంట్రీలను పంపారని, ఔత్సాహికులకు మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎంట్రీలకు మే 10న చివరితేదీగా నిర్ధారించినట్లు జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలను నిర్వహించాలనే ఆలోచన రావడం జరిగిందన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే విధంగా నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని, ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరామన్నారు.


2


తాగునీటి ఎద్దడి లేకుండా

# చర్యలు తీసుకోవాలి

దోసపాడు ఛానల్‌లో నీటి సరఫరా పరిశీలించిన ఎమ్మెల్యే

నీటి సంఘాలు,అధికారుల పనితీరును అభినందించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే రాము కృషికి ధన్యవాదాలు తెలిపిన ప్రజలు




వివరాలు 5లో

(మొదటిపేజీ తరువాయి)

## విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు అనూహ్య స్పందన



దరిమిలా ఇప్పటివరకు దాదాపు 200కు పైగా ఎంట్రీల ద్వారా అత్యద్భుతమైన టైటిళ్లను, ట్యాగ్‌లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. వాటిని పరిశీలించడంతో మరింత ఉత్సాహం పెరిగి, మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో మే 10వ తేదీ ఎంట్రీలకు చివరితేదీగా నిర్ధారించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్‌ను Brandvjacomp.collectorntrdist@gmail.com మెయిల్ ఐడీకి పంపాలని, దీంతో పాటు పంపిన వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును తెలియజేయాలన్నారు. గడువు తేదీ అనంతరం విజయవాడ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచేలా అత్యుత్తమమైన టైటిల్, ట్యాగ్‌లైన్లను ఎంపిక చేయడం జరుగుతుందని, విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులతో పాటు వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామన్నారు. పోటీల్లో పాల్గొని ఎంట్రీలు పంపిన ప్రతిఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

### ఉచిత నేత్ర శిబిరానికి విశేష స్పందన




**జగ్గయ్యపేట,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :** మండలంలో బండి పాలెం గ్రామంలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత వైద్య శిబిరంలో భాగంగా శనివారం శంకర్ నేత్రాలయం విజయవాడ కంటి వైద్య నిపుణులచే, డాక్టర్ జి శ్రీకాంత్ ఆర్థోపెటిక్ నిపుణులు, డాక్టర్ కృష్ణ చైతన్య జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్ డాక్టర్లు సంయుక్తంగా నిర్వహించిన శిబిరంలో 236 మందికి పరీక్షలు చేయగా వారిలో కంటి పరీక్షలు చేసిన వారిలో 87 మంది శుక్లములు ఉన్నవారు, 90 మందికి కళ్ళజోడుల అవసరమైన వారుగా నిపుణులు గుర్తించినారు. త్వరలో వారికి ఫౌండేషన్ సహకారంతో ఆపరేషన్లు చేయడానికి ఏర్పాట్లు జరుగుచున్నాయని జయప్రద పౌండేషన్ వారు తెలిపారు.అవసరమైన వారికి త్వరలో కళ్ళజోడులు ఇవ్వటం జరుగుతుందని అన్నారు. అలాగే జనరల్ మెడిసిన్ విభాగంలో 105 మందికి అధికంగా బీపీ షుగర్లు ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు.మోకాళ్లు, కీళ్ల నొప్పులు ఉన్నవారికి ఉచితంగా మందులు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం, వైవిఎస్ రెడ్డి జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు ఫౌండేషన్ సభ్యులు రఘురాం చౌదరి, గ్రామ సర్పంచ్ నెమలి ఎలిశమ్మ, మాజీ సర్పంచ్ పెంటేల కోటేశ్వరరావు (పూర్ణ), అడుసుమల్లి ప్రభాకర్, కాసరగడ్డ జనార్దన్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇన్నమూరి రమేష్,తాటి రామారావు, అడుసుమల్లి పిచ్చయ్య, స్వామి, రవి, కాసర్గడ్డ వెంకటేశ్వరరావు గ్రామ ఆశ వర్కర్లు, గ్రామ వైద్య సిబ్బంది, తదితరులు అందరూ ఈ శిబిరంలో పాల్గొని సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు.

### జిల్లా పంచాయతీరాజ్ క్రికెట్ ఛాంపియన్ గుడ్లవల్లేరు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** జిల్లా పంచాయతీ రాజ్ – 2025 ఉద్యోగుల క్రీడ, సాంస్కృతిక పోటీలల్లో గుడ్లవల్లేరు మండల పంచాయతీ రాజ్ ఉద్యోగులు క్రికెట్ టీమ్ ప్రథమ సాధించింది. శనివారం జరిగిన బహు మతి ప్రదానోత్సవంలో జిల్లా కలెక్టర్ డికె. బాలాజీ చేతుల మీదుగా ఛాంపి యన్ కప్‌ను గుడ్లవల్లేరు మండల పంచాయతీ రాజ్ ఉద్యోగులు క్రికెట్ టీమ్ అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు మండలంకు పంచాయతీ రాజ్ ఉద్యోగులు సాధించి తీసుకుని వచ్చిన ఘనతను గుడివాడ డివిల్పీఓ సంపత్ కుమార్, ఎంపిడిఓ విజయసారధి, ఏఓ ఇమ్రాన్, తహశీల్దార్ లోకరాజు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, విఆర్వోలు అభినందించారు.

# గంగపుత్రులకు ఆర్థిక సాయం

(మొదటిపేజీ తరువాయి)

తమిళనాడుకు కొందరు మత్స్య శాఖ అధికారులను, మత్స్యకారులను పంపామని వారి నుండి నివేదిక అందాక మత్స్యకారులందరూ వారి బంగారు భవిష్యత్తు కోసం ఆ దిశగా ముందుకు రావాలన్నారు. అంతేకాకుండా మత్స్యకారులు దళారుల బారిన పడకుండా ఉండేందుకు ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందన్నారు. గతంలో తమ ప్రభుత్వం చేపల వేట నిషేధ కాలంలో 4 వేల రూపాయలు మత్స్యకారులకు అందజేసిందన్నారు. ప్రతి ఏటా 2 నెలల పాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాల జీవనం కోసం ఇచ్చే భృతిని రెట్టింపు చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటిచ్చారని, ఆ మాటను నిలబెట్టుకుంటూ ఒక్కో కుటుంబానికి 20వేలకు పెంచిన నిషేధకాల భృతిని ముఖ్యమంత్రి నేడు శ్రీకాకుళం జిల్లాలో పంపిణీ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 258.356 కోట్ల రూపాయలను నిషేధకాల భృతి కింద ముందుగానే ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. దీంతో మొత్తం 1,29,178 మంది మత్స్యకారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. మత్స్యకారులకు సంబంధించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సులు నిర్వహించి మత్స్యకారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఐ నాగరాజు డిడి సిహెచ్ ప్రసాదు ఏడి రమేష్ ఎఫ్డిఓలు ప్రతిభ, సత్యనారాయణ,మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాదు పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.

### లబ్ధిదారుల అభిప్రాయాలు:



**1. గిలకలదిండి - మచిలీపట్నం, సైకం ఆంజనేయులు** మాట్లాడుతూ ఈరోజు తమకు పండుగ దినమన్నారు. చేపల వేట తమ జీవన ఆధారమని వేట నిషేధ కాలంలో ఇబ్బంది పడకుండా పదివేల గతంలో ఇస్తున్న నిషేధభృతి 10 వేల రూపాయలను నూతన ప్రభుత్వం 20వేల రూపాయలకు పెంచి అందించడం చాలా సంతోషంగా ఉంద న్నారు. అందులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



**2. గిలకలదిండి - మచిలీపట్నం, వాడపల్లి రమేష్** మాట్లాడుతూ 2014లో అప్పటి ప్రభుత్వం మత్యకారుల కష్టాలను గుర్తించి 50 సంవత్సరాలు నిండిన వారికి 2000 రూపాయలు పింఛను మంజూరు చేసిందని మరల ఆ ప్రభుత్వమే పింఛను 4వేల రూపాయలకు పెంచిందన్నారు. మత్స్యకారులు కోస్తా తీరంలో పడుతున్న ఇబ్బందులను గుర్తించి అప్పట్లో బియ్యం మాత్రమే ఇచ్చేవారని, తర్వాత 4000 రూపాయలు ఆర్థిక సహాయం ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 20 వేల రూపాయలకు పెంచి వేట నిషేధ భృతిని ఇవ్వడం ఎంతో ఆనందదాయకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి కి రాష్ట్ర మంత్రి కొలు రవీంద్రకు మత్స్యకారులు అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## సంగీతంలో గిన్నిస్ బుక్ రికార్డు

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కీబోర్డుపై స్వరాలు వాయించి గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన వారిని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ దంపతులు అభినందించారు. పట్టణంలోని కాకాని నగర్ కు చెందిన మాలపాటి.విజయ్ వర్ధన్,కూరపాటి.స్రవంతి వారిపిల్లలు మెస్సి ఆగస్త్యా, చిన్నపాప మేధా అజాలియ గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారు. వీరికి సంగీతంపై ఉన్న ఆసక్తిని గమనించిన తండ్రి విజయ్ వర్ధన్ హల్లెలూయ మ్యూజిక్ స్కూల్ వారు నిర్వహించే సంగీత శిక్షణ కార్యక్రమంలో చేర్చారు. అగస్టిన్ దండింగి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ శిక్షణ ద్వారా స్వరాలు, కీబోర్డ్ వాయిద్యంపై నైపుణ్యం సంపాదించారు.డిసెంబర్ 1, 2024న నిర్వహించిన ప్రపంచ స్థాయి సంగీత కార్యక్రమంలో, 18 దేశాల నుండి మొత్తం 1090 మంది ఆన్లైన్ ద్వారా ఒకే టైంలో కీబోర్డ్ పై సరళి స్వరాలు వాయించగా, 1046 మంది అర్హత సాధించారు. ప్రపంచ గిన్నిస్ బుక్ అధికారులు దీనిని గిన్నిస్ ప్రపంచ రికార్డ్‌గా గుర్తించారు. ఈ కార్యక్రమంలో కె.స్రవంతి వారి పిల్లలు మెస్సి ఆగస్త్యా, మేధా అజాలియ కూడా పాల్గొని స్వతంత్రంగా అద్భుత ప్రతిభను ప్రదర్శించి గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించారు.ఏప్రిల్ 25, 2025, విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఈ రికార్డ్ సర్టిఫికెట్‌ను గిన్నిస్ అధికారులు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందించారు.



# పీఎం సూర్య ఘర్ కోసం ప్రత్యేక శిబిరాలు






(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సీపీ డీసీఎల్ ఆధ్వర్యంలో పీఎం సూర్య ఘర్ – ముఫ్త్ బిజిలి యోజన పథకంపై జిల్లా అధికారులు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు బ్యాంకర్లు మండల ప్రత్యేక అధికారులకు కార్యశాల నిర్వహించారు. తొలుత నోడల్ అధికారి రామకృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఎం సూర్య ఘర్ పథకాన్ని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే మే నెల 11న పీఎం సూర్య ఘర్ పథకం నూటికి నూరు శాతం అమలు చేయుటకు 9 ఆదర్శ గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో మచిలీపట్నం మండలంలో చిన్నాపురం, గూడూరు మండలంలో ఆర్వి పల్లి, పెడన మండలంలో నందమూరు, ఉంగుటూరు మండలంలో ఆతుకూరు, బాపులపాడు మండలంలో వేలేరు, పెదపారుపూడి మండలంలో వెంట్రా ప్రగడ, కంకిపాడు మండలంలో కే ఎస్ ఎన్ పాలెం, కందాలంపాడు, చల్లపల్లి మండలంలో యార్లగడ్డ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు ఎంపిక చేశామన్నారు. ఆ గ్రామాల్లో వచ్చే మే నెల 11వ తేదీన సూర్య ఘర్ పథకం మంజూరు చేయాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 30వ తేదీలోగా వెండార్లను గుర్తించి ఎంపిక పూర్తి చేయాలన్నారు. మే నెల 1 వ తేదీ నుంచి 5 తేదీలోగా లబ్ధిదారుల డాక్యుమెంట్లను సిద్ధం చేయాలన్నారు. డాక్యుమెంటేషన్ పూర్తి అయిన వారి వివరాలను బ్యాంకులకు ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.. అంతేకాకుండా వినియోగదారులకు వెండార్లను అనుసంధానం చేయాల్సి ఉంటుందన్నారు.వచ్చే మే నెల 11 వ తేదీన ప్రత్యేక శిబిరం సందర్భంగా అదే రోజున బ్యాంకర్లు వెండార్లకు లబ్ధిదారులు కోరుకున్న విధంగా రుణాలు మంజూరు చేయాలన్నారు.ఈ పరిస్థితులను గమనించి దీంతో కొంతమంది గ్రామ ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చే అవకాశం ఉందని, వారందరి పేర్లు కూడా కొత్తగా నమోదు చేయాలని సూచించారు.ఒక కిలో వాట్ యూనిట్ సౌరఫలకాలకు 30 వేల రూపాయలు, రెండు కిలోవాట్ సౌరఫలకాలకు 60 వేల రూపాయలు, మూడు కిలో వాట్ ఆపైన సౌర ఫలకాలు ఏర్పాటుకు 78 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందన్నారు.ఒక్కో ఆదర్శ గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలు ప్రోత్సాహకంగా అందజేయనుందన్నారు. ఈ సమాచారాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు.ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా చైతన్య పరచాలన్నారు..అందరూ సమన్వయంతో పనిచేసే నిర్ణీత లక్ష్యాలను సాధించాలన్నారు.ఈ కార్యశాలలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, సి పి డి సి ఎల్ఎస్ఇ సత్యానందం, డిఆర్డిఏ, డ్వామా పి డి లు హరిహరనాథ్, శివప్రసాద్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఉయ్యూరు ఆర్డీవోలు స్వాతి, హేలా షారోన్జడ్పీసీఈఓ కన్నమ నాయుడు, డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, డిపిఓ అరుణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఐ సి డి ఎస్ పి డి ఎంఎన్ వాణి, పలువురు ఎంపీడీవోలు మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# గ్లోబల్ స్టార్ రామ్ చరణ్నటించిన గేమ్ఛేంజర్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్

## ఈ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో!




**విజయవాడ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ :** వారంవారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్హిట్ సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్, ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్నసెన్సేషనల్ మూవీ గేమ్ ఛేంజర్. డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో ప్రముఖనిర్మాత దిల్ రాజు నిర్మించిన ఈ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది జీ తెలుగు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారాఅద్వానీ జంటగా నటించిన యాక్షన్ ఎంటర్టైనర్ గేమ్ ఛేంజర్ ఈ ఆదివారం(ఏప్రిల్ 27)సాయంత్రం 5:30గంటలకు జీ తెలుగులో మాత్రమే!

ఈచిత్రం విశాఖపట్నంలో కొత్తగా నియమితులైన కలెక్టర్ రామ్ నందన్ (రామ్ చరణ్) చుట్టూ తిరుగుతుంది. అతని నిజాయితీ, అంకితభావం అతన్ని ముఖ్యమంత్రి సత్యమూర్తి (శ్రీకాంత్) కుమారుడైన బొబ్బిలి మోపిదేవి (ఎస్జె సూర్య)తో విభేదాలకు దారితీస్తుంది. మోపిదేవి అక్రమ కార్యకలాపాల్లో లీనమై ఉంటాడు. రామ్ తనకు ఎదురయ్యేసవా ళ్లను ఎలా ఎదుర్కొంటాడు? రామ్ ముఖ్యమంత్రి అవుతాడా? మోపిదేవి తనఆశయాల కోసం ఎంత దూరం వెళ్తాడు?అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యేగేమ్ ఛేంజర్ సినిమా చూసేయండి! ఈ సినిమాలోగ్లోబల్ స్టార్ రామ్ చరణ్,కియారా అద్వానీ, ఎస్జెసూర్య, అంజలి, శ్రీకాంత్, సముద్ర ఖని వంటిప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రలు పోషించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పై రూపొందినఈ సినిమాకి ఎస్ థమన్ సంగీతం అందించారు. ఆకట్టుకునే కథ, కథనం, భావోద్వేగాలు కలగలసిన యాక్షన్, పొలిటికల్ ఎంటర్టైనర్ గేమ్ ఛేంజర్ మీరూ మిస్ కాకండి!

# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

## అశ్వరావు పాలెం ప్రభుత్వ పాఠశాల 83వ వార్షికోత్సవ వేడుకల్లో- ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనే లక్ష్యంతో పని చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని అశ్వారావుపాలెం గ్రామంలో జడ్పీ హైస్కూలుగా అప్గ్రేడ్ అయిన ఎంపీయుపి స్కూల్ 83వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా విధానం ప్రకారం అరవై మంది విద్యార్థులు ఉంటే జడ్పీ హైస్కూల్ మంజూరు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో 83 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పాఠశాల ప్రజాప్రతినిధుల, గ్రామస్థుల కృషితో హైస్కూలుగా మారేందుకు అనుమతి లభించిందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకుని హైస్కూల్ నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే పరిపూర్ణవిజ్ఞానవంతులవుతారన్నారు. సమాజంలో తారతమ్యాలు తెలియజేసి, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే నిలయాలు ప్రభుత్వ పాఠశాలలు అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందిస్తున్న అవకాశాలు సద్వినియోగపరుచుకుని తమ బిడ్డలను ఉత్తమ విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల క్రీడా ప్రాంగణ కొనుగోడు నిమిత్తం రూ.లక్ష 1,116 విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి, ఎంఈఓ ఎన్.శివశంకర్, ఎంపీటీసీ సభ్యులు కటికల వసంత్, బొప్పన భాను, ఉప సర్పంచ్ యక్కటి నాగరాజు, ఎస్ఎంసీ చైర్మన్ కటికల బాలాజీ, హెచ్.ఎం రవికిరణ్, విశ్రాంత ప్రిన్సిపాల్ గుడిసేవ విష్ణుప్రసాద్, మాజీ సర్పంచులు, పూర్వపు ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సేవ ద్వారానే రాజకీయాల్లో గుర్తింపు





## టీడీపీ లీడర్, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** సేవ చేయడం ద్వారా ప్రజల మన్నలు పొందవచ్చుని, సేవ ద్వారానే రాజకీయాలలో కూడా గుర్తింపు వస్తుందని టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఉదయం 22వ డివిజన్ కృష్ణలంక గంగానమ్మ గుడి వద్ద నాగవరపు గణేష్ జ్ఞానపకార్ధం ఆయన కుమారుడు నాగవరపు కృష్ణ సుధీర్ స్వర హాస్పటల్ వారి సహకారంతో ఉచిత గుండె వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, టిడిపి నాయకులు గద్దె క్రాంతికుమార్, బొప్పన భవకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ పేదల ప్రజలు ఉండే కృష్ణలంకలో ఇటువంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని, ఇటువంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నాగవరపు కృష్ణసుధీర్ ను, హాస్పటల్ వారిని రాధాకృష్ణ అభినందించారు. డివిజన్లో ప్రజలకు కావలసిన ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కు, తనకు తెలియజేస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం అనేది దేవుడిచ్చిన గిఫ్ట్ అని దాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గుండె అనేది ఎంతో విలువైనదని, గుండెకు సంబంధించి ఎటువంటి చిన్న సమస్య వచ్చిన అశ్రద్ధ వహించవద్దని అన్నారు. పేద ప్రజల కోసం జరుగుతున్న ఉచిత వైద్య శిబిరాలను పేదలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కృష్ణసుధీర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఇటువంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. బొప్పన భవకుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించుకునేందుకు వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కూటమి నాయకులంతా పేద ప్రజలకు మంచి చేసి రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ఎవరికి సీటు వచ్చినా 22వ డివిజన్లో మంచి మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలిశెట్టి అన్నారావు, గొరిపర్తి నామేశ్వర రావు, తోట శ్రీనివాస్, పెద్ది అన్నారావు, నిమ్మల జ్యోతి, స్వర హాస్పటల్ మేనేజర్ రత్నరాజు, డాక్టర్లు సుకుమార్, స్వేతాలతో పాటు కూటమి నాయకులు బత్తుల రమేష్, గుండు శ్రీను, అల్లు క్రాంతి, గరికిపాటి శ్రీనివాస్ బద్రి, టెంటు రాజేష్, నడికొప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

## అమెజాన్ డెలివరీ అసోసియేట్లు, భాగస్వాములకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



**విజయవాడ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ :** ఈ ఏడాది చివరి నాటికి వరుస వైద్య శిబిరాల ద్వారా 80 వేల మందికి పైగా డెలివరీ అసోసియేట్లకు ఉచిత ఆరోగ్య వైద్య పరీక్షలు చేయిస్తామని అమెజాన్ ఇండియా ప్రకటించింది. తమిళనాడు, ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతాలలో ఇప్పటికే నాలుగు శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రారంభించిన ఈ ప్రయత్నంతో డెలివరీ అసోసియేట్లు, డెలివరీ భాగస్వాముల ఆరోగ్యం, భద్రత పట్ల అమెజాన్ నిబద్ధతను చాటిచెబుతుంది. ఈ వైద్య శిబిరాలను మార్ష్, కేర్ ఇన్సూరెన్స్ నిర్వహిస్తుండగా, కంటి పరీక్షలు, దంత పరీఓలు, బీఎంఐ అసెస్మెంట్లు, జనరల్ ఫిజిషియన్ సంప్రదింపులు వంటి అవసరమైన ఆరోగ్య సేవలను అందిస్తుంది. డెలివరీ అసోసియేట్లు, డెలివరీ భాగస్వాములు అమెజాన్ చివరి మైలు డెలివరీ స్టేషన్లలో ఏర్పాటు చేసే ఏదైనా శిబిరంలో ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు రుజువును దాఖలు చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు.

## ఉచిత నిర్బంధ విద్య 1వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఉచిత నిర్భంధ విద్య పొందే హక్కులో భాగంగా ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్షా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిందని ఎంఇఓలు జి. జగన్మోహనరావు, జి. గోపాలరావులు తెలిపారు. విద్యాహక్కు చట్టం - 2009, సెక్షన్ 12(1)సీ ప్రకారం 2025-2026 విద్యా సంవత్సరంకు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న పిల్లలు (అనాథలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు, ఎస్సీ, ఎస్టీ), బిసి, మైనార్టీ, ఓసీ వర్గాల పిల్లలకు రాష్ట్రంలోని వారి నివాస సమీప ప్రాంతంలో ఐబీ/సీబీయస్ఈ/ఐసీయస్ఈ/స్టేట్ సిల్ బస్ అనుసరిస్తున్న అన్ని ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ఉచిత ప్రవేశం పొందవచ్చని, 28.04.2025 నుండి 15.05.2025 వరకు గుడ్లవల్లేరు మండలంలోని సదరు వర్గాలకు చెందిన పిల్లల నుండి 25% కోటా క్రింద ప్రవేశం పొందటానికి విద్యార్థులు ఆధార్ ద్వారా, ప్రాథమిక వివరాలతో http://cse.ap.gov.in వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకుని, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత గ్రామ సచివాలయం/ మండల విద్యా వనరుల కేంద్రం /సంబంధిత పాఠశాల నుండి దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన విద్యార్థులకు లాటరీ ద్వారా సీట్ల కేటాయింపు జరుగుతుందని ఎంఇఓలు తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితా వివరాలను సంబంధిత పాఠశాలలో చూడవచ్చు. ఇతర విషయాలకు సంబంధిత మండల విద్యాశాఖాధికారి / జిల్లా విద్యాశాఖాధికారిని లేదా సంబంధిత పాఠశాలల వెబ్సైట్లో చూడవచ్చు లేదా టోల్ ఫ్రీ: 18004258599 సంప్రదించవచ్చని, దరఖాస్తుతోపాటు ప్రస్తుత చిరునామా ధృవీకరణ కోసం తల్లిదండ్రుల ఆధార్ కార్డ్/ / ఓటర్ కార్డ్, రేషన్ కార్డ్ / భూమి హక్కుల పత్రిక / ఎంజిఎన్ఆర్ఇజిఎ జాబ్ కార్డ్ / డ్రైవింగ్ లైసెన్స్ / విద్యుత్ బిల్లు / రెంటల్ అగ్రిమెంట్ కాపీ, జనన ధృవీకరణ పత్రంలు సమర్పించాలని మండల విద్యాశాఖాధికారి-1 జి.జగన్మోహనరావు, మండల విద్యాశాఖాధికారి-2 జి. గోపాలరావులు ప్రకటించారు.

## 5 వేల మంది భక్తులకు అన్న సంతర్పణ





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శివాలయంలో 5 వేల మంది కి అన్నసంతర్పణ జరిగింది. శనివారం శ్రీ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామివారి దేవస్థానం శివాలయంలో ఆలయ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. మాస శివరాత్రి సందర్భంగా స్వామి వారిని వేకువజామునే విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నవవిధ అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని లింగాష్టకం, లలితా సహస్రనామ పారాయణం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సంతర్పణలో 5000 మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

# వక్ఫ్ ఆస్తుల సవరణ చట్టాన్ని నిరసిస్తూ నందిగామలో భారీ నిరసన





**భారీ సంఖ్యలో పాల్గొన్న ముస్లిం సోదరులు, రాజ్యాంగ లౌకికవాదులు**

**చందర్లపాడు బస్టాండ్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ**

**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద దాడికి ఖండన**

**ఆర్డీవో బాలకృష్ణకు వినతి పత్రం అందజేత**

**మే 5 తీర్పుని బట్టి త్వరలో మరో భారీ నిరసన ప్రదర్శన**

**నందిగామ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా, ముస్లింల మత స్వేచ్ఛకు తూట్లు పొడుస్తూ, ముస్లింల హక్కులను హరిస్తూ, వక్ఫ్ చేసినవారి ఆశలను, ఆశయాలను, ఆకాంక్షలను కాలరాస్తూ ప్రవేశపెట్టిన "వక్ఫ్ ఆస్తుల సవరణ చట్టం" అనే నల్ల చట్టాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి మీ ఖండిస్తూ నందిగామ నియోజకవర్గ ముస్లిం జేఏసీ,"లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక"వారి ఆధ్వర్యంలో శనివారం నందిగామ పట్టణంలోని చందర్లపాడు బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. వేలాదిగా ముస్లిం సోదరులు లౌకికవాదులు భారీగా పాల్గొనడంతో పోలీసులు శాంతియుత ర్యాలీ అడ్డుకున్నారు. అనంతరం కొద్ది మందితో మాత్రమే ర్యాలీ అనుమతి ఇవ్వడంతో చందర్లపాడు బస్టాండ్ వద్ద నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు లౌకికవాదులు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు వల్ల పూర్వికుల నుంచి వక్ఫ్ పరిధిలో ఉన్న భూములు పై ముస్లింల హక్కులు హరిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా అమలవుతున్న వక్ఫ్ బోర్డులో నియమ నిబంధనలను కాలరాస్తూ, ముస్లిం మతస్తుల మనోభావాలకు వ్యతిరేకంగా నిబంధనలు మార్చి రూపొందించిన ఈ బిల్లును తక్షణమే రద్దు పరచాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించారు. అనంతరం ఆర్డిఓ బాలకృష్ణకు వినతి పత్రం అందజేసి వక్ఫ్ సవరణ చట్టం పై, శాంతియుత ర్యాలీపై క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణంలోని 5 మస్జిద్ ల మతపెద్ద లు సయ్యద్ ఖలీల్ అహ్మద్ రజ్వీ (గవర్నమెంట్ ఖాది) మహమ్మద్ ఖాజా మొహిద్దీన్ (పెద్ద మసీద్ ముతవలి) షేక్ ఇస్మాయిల్, ఎండి కమాలుద్దీన్, షేక్ రహీం, ముస్లిం మత పెద్దలు సీటీవో బాబు, షేక్ ఇషాక్, షేక్ రవూఫ్, లాల్సా, పాస్టర్లు సోయాన్ రాజా, శ్రీనివాసు, బిఎస్పీ పార్టీ పుష్పరాజు, సిపిఎం ఖాసీం, గోపాలు, పెండ్యాల మోర్షద్ అన్సారి, మాజీ ఎంఈఓ కేజెడీఎస్ కుమార్, వివిధ గ్రామాల నుంచి ముస్లిం సోదరులు, ముస్లిం మైనారిటీ మత పెద్దలు, ప్రజా సంఘాల నాయకులు, లౌకికవాదులు, పాస్టర్లు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులు నివేశనా స్థలం కోసం దరఖాస్తు చేసుకోండి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జీఓ యంయస్.నెం.23. రెవిన్యూ (లాండ్స్), డిపార్టుమెంటు, తేది. 27.01.2023 ప్రకారం హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమమును ప్రవేశ పెట్టింది. తద్వారా చల్లపల్లి మండలంలోని అర్హత గల లబ్ధిదారు లకు గ్రామంలో మూడు సెంట్లు (య.0.03 సెంట్లు) పట్టణాలులో (య.0.02 సెంట్లు )ఇళ్ల స్థలాలు మంజూరు చేయుటకు నిర్ణయించి ఉన్నారు. కావున,చల్లపల్లి మండలం లోని అన్ని గ్రామాలలోని అర్హులైన వారు. మీకు సమీపం లో ఉన్న గ్రామ సచివాలయం నందు ఇంటి స్థలం మంజూరు కొరకు దరఖాస్తు దాఖలు చేసుకోవలసినదిగా తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



**కంచికచర్ల ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:** రైతులు తమ భూములకు భూసార పరీక్షలు చేయించుకోవాలని నంది గామ ఏడి ఐ కె శ్రీనివాస్ సూచించారు. శనివారం రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశమై ఏడి మాట్లాడు తూ ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలకు అనుకూలంగా పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించుకోవాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతులు ముందుకు వచ్చి తమ భూముల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల కొరకు అర్హులు అర్జీ దాఖలు చేసుకోండి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** "అందరి కీ గృహనిర్మాణం" అనే ప్రధాన కార్య క్రమం కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున ఇంటి స్థలాల పట్టాల పంపిణీ చేయాలని జీఓ యంయస్. నెం.23 తేది 27.01.2025 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని గుడ్లవల్లేరు తహశీల్దార్ బి.లోకరాజు తెలిపారు. మండలంలోని గ్రామములలో అర్హులైన ప్రజలు ఇండ్ల స్థలములు నిమిత్తం సంబంధిత సచివాలయములో అర్జీ దాఖలు చేసుకొనవలసినదిగా తహశీల్దార్ లోకరాజు తెలియచేసారు.

# గన్నవరంని సుందరవనంగా తీర్చిదిద్దేందుకు కృషి

## పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**గన్నవరం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :** గన్నవరంని అందమైన సుందరవనంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం రాత్రి గన్నవరంలో గ్రామ సభ నిర్వహించిన అనంతరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. పాత గన్నవరంలోని శ్రీ తిరుపతమ్మ ఆలయ కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు వివిధ శాఖల అధికారులు, గన్నవరం ప్రజలు వివిధ పార్టీల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సామాజిక, వ్యక్తిగత సమస్యలను పెద్ద ఎత్తున ఆయన దృష్టికి స్థానికులు తీసుకురాగా సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ నిర్దిష్ట గడువులోగా ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక సమస్యలకు నాయకులతో చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించారు. అనంతరం పార్టీ పటిష్టతపై నాయకులతో సమాలోచనలు జరిపారు. అర్ధరాత్రి రెండు గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహనకు వచ్చారు. అనంతరం నిద్రకు ఉపక్రమించిన వెంకట్రావు ఉదయం ఆరు గంటలకే నిద్ర లేచి తిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు జాస్తి శ్రీధర్ అమ్మవారి శేష వస్త్రాన్ని, చిత్రపటాన్ని యార్లగడ్డకు బహుకరించారు. అల్పాహారం ముగించుకొన్న అనంతరం పెద్దసంఖ్యలో వచ్చిన స్థానికులు పలు సమస్యలను ఆయన వద్ద లేవనెత్తగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి న ఆయన అక్కడి నుండి పాటిదిబ్బల వద్దకు చేరుకొని జాతీయ రహదారి పై ఉన్న డ్రైనేజీలో పూడికతీత పనులను జెసిబి తో ప్రారంభించారు. గ్రామంలోని బీసీ కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరిందని మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ ర్యూన్సీ ఎమ్మెల్యేని కోరగా కమ్యూనిటీ హాలును పరిశీలించిన యార్లగడ్డ కమ్యూనిటీ హాల్ కొత్తగా నిర్మించడానికి ఇక్కడకు సమీపంలోని కేసరపల్లి గ్రామ పరిధిలో గల రియల్ వెంచర్ల లో కామన్ సైట్ ని కేటాయించాలని, కమిటీ హాల్ నిర్మాణానికి గన్నవరం పంచాయతీ నుంచి రూ.15 లక్షలు, మండల పరిషత్ నుంచి రూ. 20 లక్షలు, కేసరపల్లి పంచాయతీ నుంచి రూ.10 లక్షలు చొప్పున నిధులు కేటాయించాలని, ఇంకా అవసరమైన నిధులు తాను మంజూరు చేయిస్తానని తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన బీసీ కమ్యూనిటీ హాలు తొలగించి ఈ ప్రదేశంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేద్దామని ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం గన్నవరం సామాజిక వైద్యశాలకు చేరుకున్న ఆయన వైద్యశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులను పరిశీలించారు. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ సిఎస్ఆర్ నిధుల నుంచి అందించిన ఏసీలు, ఫ్రిడ్జ్ లు, రోగుల బెడ్లు, కంప్యూటర్ మానిటర్లను వెంకట్రావు చేతుల మీదుగా వైద్యశాల సూపరింటిండెంట్ కి అందజేశారు. అనంతరం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆగిపల్లి రోడ్‌లో మాంసం కొట్ల వరకు పాదయాత్ర చేసిన ఆయన రెండు రోజుల క్రితం చేపట్టిన రహదారి ఆక్రమణ తొలగింపు పనులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ఆక్రమణ తొలగించడంతో రోడ్డు విశాలవంతంగా మారిందన్నారు. ఈ రహదారిలో వంకరటింకరగా ఉన్న డివైడర్‌ను తొలగించి రహదారిని పునర్ నిర్మించిన అనంతరం డివైడర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ రహదారిలో వివిధ ప్రాంతాల్లో ఉన్న మహనీయుల విగ్రహాలన్నిటినీ డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసి ఎవరికి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. విమానాశ్రయం పక్కనే ఉన్న గన్నవరం గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సలహాలు, సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గన్నవరం సామాజిక వైద్యశాలలో రోగులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వైద్య పరీక్షలు అవసరమైన అన్ని పరికరాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నుంచి తన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వైద్యశాలలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవడం తోపాటు స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు వీలు కలిగిందని ఈ సందర్భంగా యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ పడమట రంగారావు, ఉప సర్పంచ్ పాలడుగు నాని, టిడిపి నాయకులు జాస్తి ఫణిశేఖర్, బడుగు ర్యూన్సీ, నూతక్కి సునీల్, విజయ్,పరుచూరి నరేష్, రామినీడు బసవపూర్ణయ్య, దేవినేని సులోచన, కాట్రగడ్డ అరుణకుమారి, స్థానికులు మండవ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి









**దోసపాడు ఛానల్‌లో నీటి సరఫరా పరిశీలించిన ఎమ్మెల్యే**

**నీటి సంఘాలు,అధికారుల పనితీరును అభినందించిన ఎమ్మెల్యే**

**ఎమ్మెల్యే రాము కృషికి ధన్యవాదాలు తెలిపిన ప్రజలు**

**నందివాడ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా మండలంలోని గ్రామాల్లో ఎక్కడ కూడా ప్రజలకు తాగు నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ఎమ్మెల్యే రాము శనివారం మండలంలో పర్యటించారు.దోసపాడు ఛానల్ ద్వారా త్రాగునీటి అవసరాలకు విడుదల చేసిన నీటి సరఫరాను ఎమ్మెల్యే రాము పరిశీలించారు. జొన్నపాడు రెగ్యులేటర్ నుండి లక్ష్మీనరసింహపురం వరకు అధికారులతో కలిసి దోసపాడు చానల్ వెంబడి ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఈ సందర్భంగా దోసపాడు ఛానల్ వెంబడి గ్రామాల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు.ప్రతి గ్రామంలోనీ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో పూర్తిస్థాయిలో నీటిని నింపడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలని చెప్పిన ఎమ్మెల్యే రాము అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా తుమ్మలపల్లి గ్రామంలో పశువుల కోసం ఏర్పాటుచేసిన నీటి తొట్టెను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ....వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రధానంగా త్రాగునీటి అవసరాల కోసం కాలువల ద్వారా ప్రభుత్వం విడుదల చేసిన నీరు....ప్రతి గ్రామంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు చేరుకునేలా ఖచ్చితమైన చర్యలు తీసుకున్నామన్నారు. సీఎం చంద్రబాబు ముందుచూపుతో ఏర్పాటు చేసిన నీటి సంఘాలు పనితీరు సత్ఫలితాలను ఇస్తుందన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీటిని నింపేందుకు అధికారులు, నీటి సంఘాలు సమన్వయంతో చేసిన కృషిని ఎమ్మెల్యే రాము అభినందించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషికి మండల ప్రజలు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ భరత్, ఏ.ఈ పవన్ కుమార్, ఎంపీడీవో మల్లీశ్వరి, ఈవోపీఆర్డీ భాష,మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, డీసీ చైర్మన్లు ఏసుబాబు, యార్లగడ్డ రవిబాబు, డీసీ వైస్ చైర్మన్ వైస్ సంబారి రాకేష్, డబ్ల్యుయూఏ అధ్యక్షుడు పెంటయ్య, తుమ్మలపల్లి సర్పంచ్ రాధాకృష్ణ, పలువురు రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వల్లూరుపాలెంలో ఉగ్రదాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




**తోట్లవల్లూరు ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి ఉగ్రదాడులను అరికట్టాలని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి ఘన నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బదుగు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మక్కిన శివ సుబ్రమణ్యం, లంక వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఆచంట కోటి బాబు, మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి సత్యనారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడే వాసు, పామర్రు నియోజకవర్గ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏమినేని వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ధూపాటి వాసు, ఆర్ఎంపీ డాక్టర్ కోదాటి ఏసునాథ్, పార్టీ సీనియర్ నాయకులు చిట్టిబొమ్మ వెంకట శివరావు, తుమ్మల సుదర్శన్ రావు, గద్దం మురళి, మద్దాల సుబ్బారావు కాకర్ల శ్రీనివాసరావు తదితరులతో పాటు హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల జీవితాలలో వెలుగు నింపడం చంద్రబాబుకే సాధ్యం

**పామర్రు ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ :** దేవాలయాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు వేతనాలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర సాధికార సమితి నాయకులు హర్షం వెలిబుచ్చారు. పామర్రులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఈ మేరకు వారు మాట్లాడుతూ దేవాలయాల్లోని కేశఖండనశాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు 44- 6 ఏ కేటగిరీ కింద వర్తించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా లకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.




కేశఖండనశాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణుల జీవితాలలో వెలుగు నింపే విధంగా వారికి ప్రస్తుతం అందిస్తున్న 20 వేల రూపాయల వేతనాన్ని 25 వేల రూపాయలకు పెంచడం అభినందనీయమన్నారు. నాయి బ్రాహ్మణుల జీవితాలను మెరుగుపరచడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని మరోసారి వెల్లడైందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. రాష్ట్ర సాధికార సమితి అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ వైద్య శాంతారామ్ కు కూడా ఈ సందర్భంగా కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ఆర్గనైజర్ సెక్రెటరీ దాలిపర్తి ప్రసాద్, పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు ఆముదాలపల్లి గోపాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన వారు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోండి



**పమిడిముక్కల ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం 'ప్రతి ఒక్కరికి ఇల్లు' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మంజూరు చేసి ఇల్లు కట్టుకునేలా చర్యలు చేపడుతుందని పమిడిముక్కల తహసిల్దార్ కె.నవీన్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జీవో నెంబర్ 23ను జారీ చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు వంతున ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కావున మండల పరిధిలోని గ్రామాలలో అర్హులైన వారు ఇంటి స్థలం కోసం తమ పరిధిలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తహసిల్దార్ నవీన్ కుమార్ కోరారు.

## ఇంటి స్థలం మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోండి



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** ఇంటి స్థలం మంజూరు కొరకు బంటుమిల్లి మండలంలోని ఆయా గ్రామాల లోని గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని శనివారం ఇంచార్జ్ తహసిల్దార్ కాగిత పూర్ణ చంద్ర రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమంలో భాగంగా అర్హత గల లబ్దిదారులు గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి ప్రభుత్వం జీవోను 23 జారీ చేసిందని అన్నారు. మచిలీపట్నం రెవిన్యూ డివిజన్ పరిధి లో బంటుమిల్లి మండలంలోని అన్ని గ్రామాల్లోని అర్హులైన లబ్దిదారులం దరూ సమీపంలోని గ్రామ సచివాలయంలో ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## గొట్టుముక్కల టీడీపీ అధ్యక్షునిగా గోగినేని అమర్నాథ్



**కంచికచర్ల ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామ టిడిపి అధ్యక్షునిగా గోగినేని అమర్నాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా గ్రామ ఉపసర్పంచ్ గోగినేని అమర్నాధిని శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు సమక్షంలో ఎన్నిక చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి అమర్నాథ్ గొట్టుముక్కల పార్టీ అధ్యక్షులుగా పదవిని నిర్వహిస్తు పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేశారు.తిరిగి మరొకసారి గ్రామ తెలుగుదేశం పార్టీ అమర్నాథ్ నే అధ్యక్షుడిగా ఎన్నిక చేసి అధిష్టానం క్రియాశీలక నిర్ణయం తీసుకోవడం విశేషం.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుళ్ళి మల్లీ రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ గుదే రంగారావు, పార్టీ సీనియర్ నేత మన్నెం సీతారా మాంజనేయులు, తాటుకూరు రాఘవరావు, చాగంటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కృషితో మోదుమూడి స్మశానం రహదారి అభివృద్ధి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోదుమూడి గ్రామం స్మశాన వాటిక రహదారుల అభివృద్ధి పనులు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మంజూరైన నిధుల నుంచి మోదుమూడిలో స్మశానం రోడ్డు అభివృద్ధికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నిధులు కేటాయించారు. స్మశానం రోడ్డు అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.తొమ్మిది లక్షలతో ఒక సీసీ రోడ్డు, రూ.నాలుగు లక్షలతో ఒక సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో పాటు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.రెండున్నర లక్షలతో స్మశానంలో పల కంకర, జీ.ఎస్.బీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ పనులను శనివారం నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చు బేబీ, జనసేన గ్రామ అధ్యక్షులు బచ్చు వెంకట నారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాధ్ ప్రసాద్, పంచాయతీ ఈఓ రమాదేవి, టీడీపీ గ్రామ అధ్యక్షులు బచ్చు నాగ మల్లేశ్వరరావు, నాయకులు బచ్చు శ్రీహరి, ప్రశాంత్, వెంకటరమణ, శ్రీనివాసరావు, బుజ్జి, గ్రామ సచివాలయ సిబ్బంది అనూష, తుంగల శ్రీను, హేమంత్ పాల్గొన్నారు.

## శ్యామ్ కిషోర్ నాయుడుని పరామర్శించిన నేతలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వితరణ శీలి సేవా తత్పరుడు,శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి నుండి డిచార్జ్ అయి ఇంటికి వచ్చిన సందర్భంగా శనివారం పలువురు నేతలు ఆయన గృహానికి వచ్చి పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పూలే అభిమాన సంఘ నాయకులు ఉప్పల సాంబశివరావు, దళిత చైతన్య వేదిక అధ్యక్షుడు కిషోర్, అంబేద్కర్ అభిమాని దాసి సీతారామరాజు తదితరులు. పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైసీపీ యువనేత గౌతమ్ విశ్రాంతి తీసుకుంటున్న శ్యామ్ కిషోర్ నాయుడును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గౌతమ్ వెంట మాజీ నీటి సంఘం అధ్యక్షులు వర్రె బసవరావ్ అద్దంకి శేషు నాతోపాటు పలువురు ఉన్నారు.

## స్పందనలో యువరాణి జన్మదినోత్సవం



**గన్నవరం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం దావాజీ గూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో శనివారం హనుమాన్ జంక్షన్ సూర్య మెడికల్ సెంటర్ అధినేత సామాజిక వేత్త కమ్మిలి వీర వెంకట సూర్య నారాయణ మూర్తి సోదరి యువరాణి జన్మదినోత్సవం జరిగింది. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రెటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ స్పందనలో యువరాణి పుట్టినరోజు జరుపుకోవడం ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శమని ఆమె అన్నారు. సహాయం చిన్నదా పెద్దదా కాదని సహాయం చాలా గొప్పదని, స్పందనలో మానసిక దివ్యాంగులకు ఉచితంగా విద్యా, వైద్య, రవాణా, భోజన సౌకర్యాలను అందిస్తున్నామని, అందరి సహాయంతో, అలాగే సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తున్నామని రజిత వెంకట్ అన్నారు. అనంతరం పిల్లలకి స్వీట్లు, పుస్తకాలు, పెన్నులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, ఈసీ మెంబర్ కాటం చిట్టి రవిబాబు, స్వర్గం లక్ష్మణ్ రావు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 2000 కోట్ల రూపాయలతో 24/7 తాగునీటి సరఫరా....



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** 2000 కోట్ల రూపాయలతో మధురై నగర ప్రజలకు 24/7 త్రాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు మధురై మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఇంద్రాణి పొన్వసంత్. శనివారం ఉదయం అన్నమలైలోగల మధురై మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సమావేశపు గదిలో దక్షిణాది రాష్ట్రాలకు విజ్ఞాన యాత్రపై వచ్చిన విజయవాడ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లకు స్వాగతం పలికారు మేయర్ ఇంద్రాణి పొన్వసంత్, కమిషనర్ చిత్ర విజయన్. తమ నగర కార్పొరేటర్ లను పరిచయం చేశారు మధురై కార్పొరేషన్ మేయర్. విజయవాడ నగరం గురించి నగర ప్రాముఖ్యత గురించి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ తెలిపారు, కార్పొరేటర్లు తమ పరిచయాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా మధురై మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఇంద్రాణి పొన్వసంత్ మాట్లాడుతూ మధురై నగరంలో 100 వార్డులు, ఐదు జోనులు ఉన్నాయని, తమిళనాడు రాష్ట్రంలో రెండవ అతిపెద్ద కార్పొరేషన్ అని, మధురై నగర ప్రజలకు త్రాగునీటి సరఫరా కోసం రెండు వేల కోట్ల రూపాయలతో అమృత్ ప్రాజెక్టు ద్వారా ప్రతి రోజు 24 గంటలు త్రాగునీటి సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా కల్పిస్తున్నారని, గతంలో కేవలం ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు మాత్రమే నీటి సరఫరా ఇచ్చేవారని, ప్రస్తుతం ఆ సమస్యను అధిగమించి 24/7 వాటర్ సప్లై ఇస్తున్నామని తెలిపారు. తమిళనాడు అసెంబ్లీ లాగ ఉన్న వారి కౌన్సిల్ హాల్ ను చూపించారు. ఈ సందర్భంగా మధురై నగర కమిషనర్ చిత్ర విజయన్ మాట్లాడుతూ మధురై నగరం స్మార్ట్ సిటీ నగరం అని, ముఖ్యంగా మధురై మున్సిపల్ కార్పొరేషన్‌లో పెరియార్ బస్టాండ్ ను 174.56 కోట్ల నిధులతో ఐదు అయితంతస్తులు నిర్మించారని, అందులో 2 అంతస్తులు బేస్మెంట్ కొరకు 3 అంతస్తులు భవనాన్ని నిర్మించారని అన్నారు. ముఖ్యంగా బేస్మెంట్లో రెండు అంతస్తులు ఉన్నప్పటికీ వర్షాకునిటి నిలువలు బేస్మెంట్లో రాకుండా స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ మేనేజ్మెంట్ నిర్వహణ చేశారని దాని కొరకు నాలుగు లక్షల క్యూసెక్కుల నీటి నిలువలు ఉండగలగా సంపులు ఏర్పరిచి వాటిలో నిలువ ఉన్న నీరును ఫైర్ సేఫ్టీ కొరకు వాడతారని తెలిపారు. తదుపరి మధురై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పెరియార్‌లోని పెరియార్ బస్టాండు మ్యాప్ ఆధారం గా వారు నిర్మించిన భవనాన్ని కార్పొరేటర్లకు చూపించారు. కార్పొరేటర్లు భవన స్ట్రక్చర్, స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ సొంపులు, వాన నీటిని స్టోర్ సేఫ్టీ కోసం వాడుతున్న విధానాన్ని అధ్యయనం చేసి విజయవాడ నగరంలో కూడా ఇటువంటివి ఎంతో ముఖ్యమైనవని నాకు అభివృద్ధిలో ఇటువంటి వినూత్న ప్రాజెక్టును అమలుచేస్తే బాగుంటుందని చర్చించారు.

## డీఈఈ వెంకటేశ్వరరావును పరామర్శించిన ఎమ్మెల్యే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** ఇరిగేషన్ శాఖ అవనిగడ్డ సబ్ డివిజన్ ఇంచార్జి డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావును అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం పరామర్శించారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైన వెంకటేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స అనంతరం కోలుకుని చల్లపల్లిలోని ఇస్లాం నగర్లోని తన ఇంటికి చేరుకోగా, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకుని విధులకు హాజరు కావాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ ప్రముఖులు మిక్కిలినేని పాపారావు, మిక్కిలినేని మధులను ఆత్మీయ పూర్వకంగా కలిశారు.

## నందిగామ గ్రంధాలయంలో సమ్మర్ క్యాంపు



**నందిగామ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిదిలో నందిగామ శాఖ గ్రంధాలయంలో 28 నుండి 6 తేదీ వరకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నందిగామ గ్రంధాలయం అదికారి షేక్ మస్తాన్ వలీ శనివారం తెలిపారు. నందిగామలో ఉన్నస్కూలు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు కథలు చదివించటం, స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకముల కంఠస్థ పటించటం, వివిధ ఆటల పోటీలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. సదరు కాలాన్ని తమ పిల్లలను తీసుకొని వచ్చి గ్రంథాలయ ఆవశ్యకతను వారికి తెలియజేయాలని కోరారు. పిల్లలకు డ్రాయింగ్ పోటీ లు, మ్యూజికల్ చైర్స్, చెస్ క్యారమ్స్, ఆటల పోటీలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని షేక్ మస్తాన్ వలి తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేత



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** పట్టణంలోని తొమ్మిదవ వార్డు చింతల తోపునకు చెందిన సిద్ధం లక్ష్మి, అదేవిధంగా వత్సవాయి మండలం, గ్రామానికి చెందిన మొక్కపాటి మౌనిక, వత్సవాయి మండలం మంగొల్లు గ్రామానికి చెందిన యామ సుజాత, అన్నెపాక ఉదయ్ లకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వారి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, మన్నె నారాయణ రావు, చావా నాగేశ్వరరావు, పేరం సైదేశ్వర రావు, చిట్టూరి రమేష్, గుడిసె నాగేశ్వరరావు, చింతల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ఫర్ ఆల్ కింద, అర్హత గల వారు ఇంటి స్థలానికి దరఖాస్తు చేయండి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు 23, ల్యాండ్ డిపార్ట్మెంట్ ప్రకారం హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మచిలీపట్నం రెవిన్యూ డివిజన్ పరిధిలో అర్హత గల లబ్ధిదారులకు నగరంలో రెండు సెంట్లు, గ్రామంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని, నగరంలోని డివిజన్లలో, అన్ని గ్రామాల్లో, అర్హులైన వారు సమీపంలోని గ్రామ సచివాలయంలో ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలని, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఉచిత వేసవి శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోండి

### టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపిచంద్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 28వ తేదీ 40 రోజులు 45 వ డివిజన్ ఈడేపల్లి శాఖ గ్రంధాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ ద్వారా ఇచ్చే కరపత్రాలను కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ శనివారం ఆవిష్కరించారు. గోపీచంద్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల కోసం, డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్ శ్లోకాలు కథలు, కరాటే, జనరల్ నాలెడ్జ్, క్రాఫ్ట్ వర్క్, లాంటి అంశాలు ఈడేపల్లి గ్రంథాలయ శాఖ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. ఉచిత వేసవి శిక్షణ ఇప్పించడం జరుగుతోందని, ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ శిబిరాల అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. డివిజన్ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్, గ్రంథాలయ నిర్వాహకురాలు, కోన వెంకటేశ్వరమ్మ, సోమశేఖర్, వీరభద్రరావు, శేషుబాబు పాల్గొన్నారు.

## శ్రీకొండలమ్మను దర్శించుకున్న గుడివాడ డీఎస్పీ ధీరజ్



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్, స్నేహితులు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. వీరికి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు స్వాగతం పలికి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదములను అందజేసారు. వీరివెంట గుడ్లవల్లేరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శిగా వేముల బేబీ రాణి



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** నూతనంగా నియమితులైన రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి వేముల బేబీ రాణిని నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అభినందించారు. రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి వేముల బేబీ రాణి కి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ ఆదేశాలతో నూతనంగా నియమించిన సందర్భంగా వారిని ఈరోజు జగ్గయ్యపేట పట్టణంలో నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇటీవల కాలంలో రాష్ట్ర సంచార జాతుల అధ్యక్షుడిగా నియమితులైన చిల్లకల్లు గ్రామానికి చెందిన గోరంట్ల శ్రీనివాస రావుని సన్మానించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పదవి అలంకరణ కాదు పదవితో సంబంధం లేకుండా కార్యకర్తలను కలుపుకొని పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చి కష్టపడాలని ఇప్పుడు ఎవరైతే కష్టపడతారో వారికి రాబోయే రోజుల్లో జగన్ 2.0 పాలనలో వారికి ఉన్నత స్థాయి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం చేస్తున్న దాడులను తిప్పి కొట్టాలని, ప్రభుత్వం వచ్చిన 11 మాసాలు అవుతున్న పాలనంటే కేసులు నరుక్కోవడం, చంపడం తప్ప సంక్షేమం అనే మాట ఊసే లేదు, ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు, మనం అందరం కలిసి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి ఒక్క దాడులను ప్రజలకు తెలిసేలా ఎండగట్టాలని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ప్రతిపక్షంగా మనం పోరాటం చేయాలని కోరారు. వేముల బేబీ రాణి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావటం గర్వకారణం, ఇప్పటివరకు నేను బీసీని అందరినీ కలుపుకొని తమ వంతు కృషిగా పార్టీకి సహాయక సహకారాలు అందిస్తూ ముందుకు నడిచాను, నా పనితనాన్ని గుర్తించి ఈ పదవి రావటం కారకులైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర చేనేత విభాగ అధికారి ప్రతినిధి పెంటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు జవ్వాజి నరసింహా రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ( సి పి ఐ )ఆధ్వర్యంలో పట్టణంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబటిజీ శివాజీ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదులు కాల్పులు జరిపి పర్యాటకులను చంపడాన్ని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. భారత పర్యాటకులే లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు దాడి చేయడం మతోన్మాద చర్య అన్నారు. హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించ డానికి ఉగ్రవాదులు దాడులకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు. ఈ దాడిలో 28 మంది పర్యాటకులు మరణించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఉగ్రవాదుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. పర్యాటకులపై జరిగిన దాడిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు.

భారతదేశంలో మతోన్మాదాన్ని ప్రేరేపించడానికి చేసే కుట్ర ఇది అన్నారు. ఈ సంఘటనలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటివి మళ్లీ జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, భోగ్యం నాగులు, మాశెట్టి రమేష్ బాబు, మెటికల శ్రీనివాసరావు, షేక్ కరీం జగ్గయ్యపేట రచయితల సంఘ సభ్యులు అబ్బాస్ ఆలీ, సరికొండ రాజు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏంఎస్ఎన్ లాబ్స్‌కు 78 మంది ఎంపిక

### కెయూలో ప్రాంగణ ఎంపికలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఎం ఎస్ ఎన్ లాబ్స్ హైదరాబాద్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 78 మంది విద్యార్థుల ఎంపిక అయ్యారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయం రవీంద్రనాథ్ ఠాగూర్ సెమినార్ హాలులో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 106 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫార్మసీ, రసాయన శాస్త్ర విభాగ విద్యార్థులు హాజరు కాగా 27 మంది ఫార్మసీ, 51 మంది రసాయన శాస్త్ర విభాగ విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థుల్లో ఏడుగురు నోబుల్ కళాశాలకు చెందిన వారు ఉన్నారు. తొలుత ప్రాంగణ ఎంపికల కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ప్రాంగణ ఎంపికలు కోసం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ డీన్ ఆచార్య వైకె సుందర కృష్ణ, ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డాక్టర్ కిషోర్, డా.కిశోర్, ఎం ఎస్ ఎన్ లాబ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇది ప్రజల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

### కూటమిలో పారదర్శక పరిపాలన

### ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్‌లో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విజయవాడ మాజీ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని కూటమి ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తూ వారి కార్యలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నాని ఎన్ని ముడుపులు తీసుకున్నావు ఆనాడు ఇసుక టన్ను వేల నుంచి లక్షల రూపాయలలో రాష్ట్రాలు రాష్ట్రాలు తరలి వెళ్ళిపోయిన నాడు నాని నోరు ఎందుకు మెదపలేదు అని ప్రశ్నించారు. ఈనాడు కూటమి ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు అందిస్తుంటే దానిపై కూడా నువ్వు చేస్తున్న రాజకీయ విమర్శలు నీ రాజకీయ అజ్ఞానికి నిదర్శనం. ఆనాడు వైసీపీ జగన్ రెడ్డి పాలనలో ల్యాండ్, సాండ్, వైన్, మైన్ అన్నిటిలో అక్రమాలు జరిగితే జగన్మోహన్ రెడ్డిని నువ్వు ఎందుకు ప్రశ్నించలేక పోయావు పైగా ఆనాడు స్థానికంగా ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేని పొగుడుతూ రాజకీయాల్లో మంచి చేయాలి మంచి చేసిన వారికే ప్రజలలో ఎప్పుడు గుర్తింపు ఉంటుంది అని దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడవు చివరికి మీ మంచి, మీ స్థానాన్ని ప్రజలు గుర్తించి ఎక్కడ ఉంచాలో నిర్దేశించి మీకు ఈ రోజు ఈ స్థానం కల్పించారు. గత దోపిడీ ప్రభుత్వాన్ని నాని కళ్ళు ఉండి చూసి ఎందుకు ప్రశ్నించలేక పోయావు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలనా కొనసాగిస్తుంటే చూసి ఓర్వ లేని జగన్ నాని అనే వ్యక్తితో మాట్లాడిస్తున్న మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నేతలలో అగ్రగామి నారా చంద్రబాబు నాయుడు ని కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోనేది లేదని హెచ్చరించారు.

## అగ్ని ప్రమాద బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేత



**పెదపారుపూడి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:** పెదపారుపూడి మండల పరిధిలోని జమీదింటకుర్రు గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన గుడివాక వెంకట సుబ్బమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అగ్ని ప్రమాదం కారణంగా వెంకట సుబ్బమ్మ కుటుంబం కట్టుబట్టలతో మిగిలిందనే విషయాన్ని గ్రామ టిడిపి అధ్యక్షులు నూతక్కి విశ్వేశ్వరరావు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం మండల తహసిల్దార్ వై. రంగారావు, నూతక్కి విశ్వేశ్వరరావు ల ఆధ్వర్యంలో బాధితురాలికి10వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం అందజేశారు.

# నాస్‌డాక్‌లో లిస్ట్ అయిన ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్, ఇంక్

**విజయవాడ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యవనికపై భారతీయ వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని నిర్వచించే ముందడుగులో, స్వదేశీ ఎస్-ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ వ్యవస్థ తయారీదారులు ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ నాస్‌డాక్‌లో లిస్ట్ అయింది. టిక్కర్ సింబల్ 'ఎస్ఎస్ఐఐ' కింద కంపెనీ షేర్లు లిస్ట్ కావడంతో 2025 ఏప్రిల్ 25న ట్రేడింగ్ ప్రారంభమైంది. ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ డిసెంబర్ 31, 2024 తో ముగిసిన సంవత్సరానికి ఆకట్టుకునే ఆర్థిక వృద్ధిని సాధించింది. ఆదాయం 20.6 మిలియన్ డాలర్లకు చేరుకుంది – ఇది గత సంవత్సరం ఆదాయం 5.9 మిలియన్ డాలర్లతో పోలిస్తే 3.5 రెట్లు పెరిగింది. స్థూల మార్జిన్లు కూడా బాగా పెరిగాయి. 2023లో 12.3% నుంచి 40.9%కు పెరిగాయి. ఇది కంపెనీ బలమైన ఆర్థిక పనితీరు, విస్తరిస్తున్న మార్కెట్ ఉనికిని సూచిస్తుంది. ఇంకా, ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ దాని వైద్యపరంగా ధ్రువీకరించిన, పేటెంట్ పొందిన ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టంతో గణనీయమైన పురోగతిని సాధించింది. ఇది భారతదేశంలోని 75 నగరాల్లో 80 ఆసుపత్రులలో ఉంది. ఇంకా నేపాల్, ఈక్వెడార్, గ్వాటెమాలా, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా, శ్రీలంక, ఉక్రెయిన్ లాంటి దేశాలకూ విస్తరించింది. ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ అధునాతన రోబోటిక్ శస్త్రచికిత్సను అందిస్తోంది. రోగులకు తక్కువ ఖర్చుతో చికిత్సలు అందిస్తుంది. ఐరోపా, అమెరికాలకు విస్తరించే ప్రణాళికలతో, ఎస్ఎస్ఐఐ మెడికల్ రోబోటిక్స్ రంగంలో గ్లోబల్ లీడర్‌గా నిలుస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా వైద్య సాంకేతికతను అభివృద్ధి చేయడంలో భారతదేశ పాత్రను మరింత బలోపేతం చేస్తుంది. నాస్‌డాక్‌లో ఎస్-



ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ అరంగేట్రంపై ఆనందం, కృతజ్ఞతలను వ్యక్తం చేస్తూ సంస్థ వ్యవస్థాపకులు, ఛైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, "నాస్‌డాక్‌లో అప్‌లిస్టింగ్ కావడం ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్‌కు మంచి మైలురాయి. ప్రపంచస్థాయి ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టంను రూపొందించడంలో మా బృందం సాధించిన విజయాలను ఇది ప్రతిబింబిస్తుంది. ఈ వ్యవస్థ అత్యున్నత స్థాయి నాణ్యత, భద్రత, సమర్థత, చవకైన చికిత్సలను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా రోగులకు అత్యాధునిక రోబోటిక్ శస్త్రచికిత్సా విధానాలను అనుమతిస్తుంది. 'మేడ్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్' ఆవిష్కరణగా, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగంలో భారతదేశ ఉనికిని పెంచడానికి మేము సహాయ పడుతున్నాము" అని చెప్పారు. 'భారతదేశాన్ని దాటి ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన తరుణంలోనే ఈ అప్ లిస్టింగ్ జరిగింది. మా ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ కోసం ఈయూ సీఈ మార్క్, యుఎస్ ఎఫ్‌డీఏ ఆమోదం కోసం చూస్తున్నాం. ఇవి 2025 చివరిలో, 2026 ప్రారంభంలో వస్తాయని ఆశిస్తున్నాం. నాస్‌డాక్‌లో అప్‌లిస్టింగ్ కావడం మా అభివృద్ధిపై మార్కెట్ అవగాహనను పెంచుతుందని, పారదర్శకతను మెరుగుపరుస్తుందని, మా పెట్టుబడిదారులను విస్తరిస్తుందని, అంతిమంగా షేర్ లిక్విడిటీని పెంచుతుందని మేము విశ్వసిస్తున్నాము, ఇవన్నీ ప్రపంచ వేదికపై భారతదేశ ఆవిష్కరణను ప్రదర్శిస్తాయి" అని డాక్టర్ శ్రీవాస్తవ వివరించారు. ఇప్పటివరకు 200 రోబోటిక్ గుండె శస్త్రచికిత్సలతో సహా 3,700కు పైగా శస్త్రచికిత్సలు ఎస్ఎస్ఐ మంత్రతో చేశారు. ఇది నూరుశాతం సురక్షితమని తేలింది. దీనివల్ల మరణాలు, గాయాలు, లేదా సమస్యలు ఏమీ రాలేదు. టెలి సర్జరీ, టెలి ప్రాక్టరింగ్ ప్రొసీజర్లకు దేశంలో సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్సీఓ) ఆమోదం పొందిన ఏకైక భారతీయ కంపెనీ ఎస్-ఎస్ ఇన్నోవేషన్స్. కంపెనీ అంతర్జాతీయంగా విస్తరించడానికి ఇది కీలకమైంది. సీడీఎస్సీఓ ఆమోదం వచ్చాక ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ విజయవంతంగా 16 టెలిసర్జరీలను ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోతో చేసింది. వీటిలో ప్రపంచంలోనే మొదటి గుండెశస్త్రచికిత్స కూడా ఉంది. అది ఉత్తరాది నుంచి దక్షిణాదికి 2వేల కిలోమీటర్ల దూరంలో జరిగింది. మేడిన్ ఇండియా ఎస్-ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోతో చేసిన ఈ శస్త్రచికిత్సలు రోబోటిక్, టెలిసర్జరీల్లో కంపెనీ నాయకత్వాన్ని సూచించడమే కాక, అత్యాధునిక వైద్య సాంకేతికతలో ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలిచేందుకు కారణమయ్యాయి.

# వాటాలు తీసుకోవటం వల్లే జగన్ హయంలో మాజీ ఎంపీ నాని గళం మూగబోయింది

**రాష్ట్రాభివృద్ధి చూసి ఓర్వలేక నానికి**

**కడుపు ఉబ్బరం, కళ్లు మంటలు**

**నానికి ఈనో ప్యాకెట్, ఐ డ్రాప్స్ పంపించిన గొట్టుముక్కల**

**ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్**

**గొట్టుముక్కల రఘురామరాజు**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** జగన్ పాలనలో ఒక మాఫియాగా ఏర్పడి ఇసుక ను బకాసురులుగా దోచుకున్నారు. 2019 నుంచి 2024 వరకు నాని ఎంపీగా వున్న సమయంలో జగన్ పాలనలో ఇసుక సామాన్యులకు అందుబాటులో లేకపోవటంతో పనులు లేక 64 మంది భవననిర్మాణ ఆత్మహత్య చేసుకున్నారు.. జగన్ పాలనలో టన్ను ఇసుక 2000 నుంచి 2400 రూపాయల వరకు అమ్మారు..అప్పుడు సోషల్ మీడియాలో జగన్ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నిస్తూ పోస్టులు పెట్టలేదు. జగన్ దగ్గర ఎంత కమీషన్ పుచ్చుకున్నావు. మాజీ ఎంపి నాని గళం ఆ ఇసుక దోపిడిలో వాటాలు తీసుకోవటం వల్లే మూగబోయిందంటూ మాజీ ఎంపి కేశినేని నాని పై ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అలాగే మాజీ మంత్రి జోగి రమేష్ తో కలిసి వ్యాపార భాగస్వామిగా నాని చేసిన అరాచకాలు విజయవాడ పార్లమెంట్ ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను అడ్డుకోవటానికి జగన్ వదిలిన బాణంగా ఎంపి కేశినేని శివనాథ్ పై మాజీ ఎంపి కేశినేని నాని సోషల్ మీడియాలో చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గొట్టుముక్కల రఘురాజు శనివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సీఎం చంద్రబాబు ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకురావటంతో భవన నిర్మాణ కార్మికులకి పనులు దొరికి ఆనందంగా వుంటే నాని ఎందుకు చూసి ఓర్వలేకపోతున్నాడో అర్ధం కావటం లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు యాష్ కి టెండర్లను పిలిచి పారదర్శకంగా చేస్తుంటే కళ్ల మంటలతో కళ్లు వుండి గుడ్డి వాడిగా యాష్ దోపిడి జరుగుతుందంటూ అసత్య ప్రచారం చేస్తున్నాడన్నారు. అందుకే నానికి కడుపు ఉబ్బరం, కళ్ల మంటలు తను పంపిస్తున్న ఈనో ప్యాకెట్, ఐ డ్రాప్స్ వాడి తగ్గించుకోవాలని సూచించారు. తన ప్రయోజనాల కోసం స్వార్థపూరిత ఆలోచనలు చేసే కేశినేని నాని విజయవాడ అభివృద్ధిని మాత్రమే కాదు, ప్రజలను, టిడిపి కార్యకర్తలను ఎనాడు పట్టించుకోలేదన్నారు. శ్రమ ఒకరు పడితే చివరిలో వచ్చి పేరు తాను కొట్టేసేవాడని, కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్ విషయంలో కూడా అదే జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్ కోసం ఉద్యమాలు చేస్తే...చివరలో వచ్చి అంతా తనే చేసినట్లుగా క్రెడిట్ దక్కించుకున్నాడని తెలిపారు. ఇలాంటి వ్యక్తి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎంపి కేశినేని శివనాథ్ పై పెడుతున్న పోస్టులు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు వుందని ఎద్దేవా చేశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపి కేశినేని శివనాథ్ చేస్తున్న అభివృద్ధి ని చూసి తట్టుకోలేక కేశినేని నాని విషం చిమ్ముతున్నాడన్నారు. కేశినేని నాని పార్టీ మారక ముందు కోవర్ట్ పని చేసి, పార్టీ మారిన తర్వాత నుంచి నిలువెల్లా విషం నింపుకుని కాటు వేసే నానిగా మారాడన్నారు. రాష్ట్రాభివృద్ధి ని అడ్డుకోవాలనుకునే ఎమ్మెల్యే జగన్ కి కేశినేని నాని ఒక బఫూన్ లా దొరికాడని, అందుకే కేశినేని శివనాథ్ పై అసత్య ఆరోపణలు చేస్తూ విష ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా నాని బుద్ధి తెచ్చుకుని వైఖరి మార్చుకోకపోతే విజయవాడ ప్రజలు తగిన బుద్ధి చెప్పటానికి సిద్దంగా వున్నారని హెచ్చరించారు. మీడియా సమావేశంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్ పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

**టీ.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్**

**మాజీ ఎంపీ కేశినేని నాని పై నున్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేందుకు ముందువస్తున్న ఎన్.ఆర్.ఐల పై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణల చేస్తూ, రాష్ట్రాభివృద్ధి అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న మాజీ ఎంపి కేశినేని నాని పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్ నున్న పోలీసు అధికారులను కోరారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పై అసత్య ఆరోపణలు చేస్తున్న మాజీ ఎంపి కేశినేని నాని పై చరణ్ సాయి యాదవ్ శనివారం నున్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలపై నిజా నిజాలు నిగ్గు తెల్చి దోషులను శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా చరణ్ సాయి యాదవ్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కృషి చేస్తుంటే ఓర్వలేక ఎమ్మెల్యే జగన్‌తో కలిసి రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని అడ్డుకోవటానికి నాని ప్రయత్నిస్తున్నా దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యాష్‌కి టెండర్లను పిలిచి పారదర్శకంగా వుండేలా చేస్తున్నాడన్నారు. ఉచిత ఇసుక విధానం అమల్లో వుంటే ఇసుక దోపిడి జరిగిందని విషప్రచారం చేస్తున్న, జగన్ పాలనలో ఇసుక మాఫియా ఇసుకాసురులుగా మారి ఇసుకను దోచుకున్నప్పుడు నాని ప్రశ్నించకుండా వుండేందుకు జగన్ దగ్గర భారీగా కమీషన్ పుచ్చుకున్నాడన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వంలో పారదర్శక పరిపాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, 61 డివిజన్ అధ్యక్షులు ఆకుల సూర్యప్రకాష్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కిషోర్ శివ,యువ కిషోర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.జీ.ఈ.సీ.కు ఇన్నోవేషన్ 2025 పురస్కారం




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవాన్ని పురస్కరించు కుని రుస 2.0- ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, గుంటూరు నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలకు ఆవిష్కరణలు 2025 విభాగంలో అత్యుత్తమ పురస్కారం లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. "ఆంధ్రప్రదేశ్‌లో మేధో సంపత్తి యొక్క స్పందనానుభూతి" అను నినాదంతో ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నిగూఢంగా ఉన్న ప్రతిభ- నైపుణ్యాలను ప్రదర్శించేటందుకు ఇదొక చక్కటి వేదిక అని డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఆక్వా రైతులకు రొయ్యల పెంపకానికి, చెరువుల సాగుబడికి ఉపయోగపడే సాధనాన్ని సమకూర్చడం ద్వారా విప్లవాత్మక మార్పులను తీసుకురావచ్చుననే సందేశాన్ని తమ ప్రదర్శన ద్వారా ఎస్.ఆర్. జి.ఈ.సి. విద్యార్థులు ఇన్నోవేషన్-2025 పురస్కారాన్ని, ధ్రువీకరణ పత్రాన్ని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ జి.సింహాచలం చేతుల మీదుగా పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు శాస్త్రీయ సలహాదారునిగా డాక్టర్ బి.మహేష్ బాబు, మెంటర్ గా డాక్టర్ కె. అశోక్ రెడ్డిలు వ్యవహరించారన్నారు. ఇన్నోవేషన్-2025 పురస్కారం కళాశాలకు రావడం హర్షించదగిన విషయమని, అందుకు కారకులైన విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ డాక్టర్ బి.కరుణ్ కుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి. రవీంద్రబాబు, డైరెక్టర్స్ జి.వి.ఎస్.ఎన్. ఆర్.వి. ప్రసాద్, డాక్టర్ ఎం. కామరాజు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి. కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, వివిధ విభాగాధిపతులు, మెంటర్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు అందజేశారు.

# విద్యాధరపురం ఇండోర్ స్టేడియం నిర్మాణం త్వరితగతిన పూర్తి చెయ్యాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విద్యాధరపురం ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా విద్యాధరపురం స్టేడి యం, నైజాంగేట్ ఔటఫాల్ డ్రైన్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు, లేబర్ కాలనీ, ఔటఫాల్ డ్రైన్, విద్యాధ రపురం అన్న క్యాంటీన్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యాధర పురంలోని నిర్మాణం దశలో ఉన్న ఇండోర్ స్టేడియం త్వరితగతిన పూర్తిచేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. నైజాం గేట్ ఔటఫాల్ డ్రైన్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఔటఫాల్ డ్రైన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి జరుగుతున్న డీసిల్టింగ్ పనులు పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రజారోగ్యం సిబ్బంది సమన్వయంతో ఫ్లోటింగ్ గార్బేజ్, సిల్ట్‌లను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ డ్రైన్ ప్రవాహంలో ఎటువంటి అవాంతరం లేకుండా చూసుకోవాలని అన్నారు. తదుపరి విద్యాధరపురంలోగల అన్నా క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సౌకర్యంలో అంతరాయం లేకుండా చూసుకోవాలని అన్నారు. అన్న క్యాంటీన్‌కి వచ్చే ప్రజలకు క్యూఆర్ కోడ్ ద్వారా అన్న క్యాంటీన్‌లో గల వసతులపై వారి అభిప్రాయాన్ని ఎలా తెలియపరచచ్చు అక్కడున్నవారికి తెలియపరిచారు. నగర పరిధిలో గల అన్న క్యాంటీన్లో ఎటువంటి మరమ్మతులు ఉన్న వెంటనే చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, అన్నపూర్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.





18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999